

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

శనివారం 28 డిసెంబరు 2024

# పెప్టైడ్, న్యూక్లియోటైడ్‌లలో అపార అవకాశాలు.....




- ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న డాక్టర్ నవీన్

- క్లినికల్ డేటా సైన్స్ పై ముజీబుద్దీన్ చర్చాగోష్ఠి

మిగతా 5లో

## ఆవాలతో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అద్భుత చిత్రం

చిత్రించి ఘన నివాళి అర్పించిన రామకోటి రామరాజు



మిగతా 8లో

## మల్లన్న దేవాలయం పవిత్రతను కాపాడని ఈ ఓ బాలాజీ శర్మ



మిగతా 4లో

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

: టీపీసీసీ అధికార ప్రతినిధి, బండారు శ్రీకాంత్ రావు



మిగతా 4లో

## బాధిత కుటుంబాలను ఓదార్చిన మైనంపల్లి





మిగతా 4లో

# శోభాయమానంగా శ్రీ అయ్యప్పస్వామి రథోత్సవం

▶▶ జీటీఎస్ దేవాలయం వద్ద అంగరంగ వైభవంగా సాగిన శోభాయాత్ర ▶▶ విద్యుత్ దీపాల వెలుగులో ఆకట్టుకున్న కళాకారుల నృత్యాలు, సన్నాయి, డోలు వాయిద్యాలు ▶▶ అడుగడుగునా హారతులు పట్టిన స్థానిక మహిళలు ▶▶ హాజరైన ప్రముఖులు







వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ఆద్యంతమూ ఆధ్యాత్మికత పరవళ్లు తొక్కిన ఆ దృశ్యం అద్భుతం, సుందర మనోహరం, ...అత్యంత శోభాయమానంగా, అంగరంగ వైభవంగా సాగిన హరిహర పుత్ర శ్రీ అయ్యప్పస్వామి వారి రథోత్సవ శోభాయాత్ర చూపరులను అబ్బుర పర్చింది. ఆద్యంతమూ భక్తులను పరవశింపజేసింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని జీటీఎస్ కాలనీలో ఉన్న శ్రీ వీరాంజనేయ భవానీ శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానం వద్ద గురువారం రాత్రి జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి వారి ఉత్సవ మూర్తి రథోత్సవం చూసిన వారిని ఔరా!...అనిపించేలా, ఆ హరిహర సుతుడే స్వయంగా వేంచేసాడా అన్నట్లుగా, ఇది అసలు జీటీఎస్ కాలనీయేనా లేక శబరిమలా అన్నట్లుగా భక్తులను పరవశింపజేసింది. ఆద్యంతమూ ఆధ్యాత్మికత ఉట్టిపడేలా, అత్యంత భక్తి ప్రపత్తుల మధ్య ఊరేగింపు యాత్ర ఘనంగా, వైభవోపేతంగా సాగింది. రథోత్సవ ఊరేగింపు యాత్ర సాగిన పుర వీధుల్లో స్థానికులేగాక పరిసర ప్రాంతాల మహిళలు అడుగడుగునా స్వామి వారికి హారతులు పట్టారు. 'స్వామియే శరణం అయ్యప్పా' అనే నినాదాలు మిన్నుముట్టాయి. స్వామివారి రథం ముందు భాగంలో విద్యుత్ దీపాల వెలుతురులో సాంప్రదాయ వస్త్రధారణలో కళాకారుల నృత్యాలు, సన్నాయి, డోలు వాయిద్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో జి.సుధాకర్, స్థానిక కార్పొరేటర్ దేదీప్య విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వి.నవీన్ యాదవ్, మధురానగర్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, పరిసర ప్రాంతాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు రవి కుమార్ యాదవ్ ఘన నివాళులు





కొండాపూర్, మేజర్ న్యూస్ : దేశ ఆర్థిక వ్యవస్థ రూపశిల్పి, రాజనీతజ్ఞుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాల మరణం తీరని లోటని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి రవి కుమార్ యాదవ్ అన్నారు. కొండాపూర్ మసీద్ బండ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రవి కుమార్ యాదవ్ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, దేశానికి ఆయన చేసిన సేవ, రాజకీయ జీవితం వినయంతో కూడిన నడవడిక ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు.పార్టీలకతీతంగా ఎవరెన్ని విమర్శలు చేసినా మౌనంగా తన పనిని తాను చేసుకుంటూ అంతే మౌనంగా తన జీవన ప్రస్థానానికి వీడ్కోలు పలికారని చింతించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు సాగర్, రాజు, రమేష్, కుమార్ యాదవ్, పద్మ, రేణుక, మహేష్, రాజు, ప్రదీప్, మహేష్ , మధు, మనోజ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన చికెన్ అందించాలి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సఫ్దార్‌నగర్‌లో శుక్రవారం చికిన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన చికెన్‌ను సరసమైన ధరలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మేడ్చల్ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మహ్మద్ గౌసుద్దీన్, అబ్దుల్ హమీద్, మీర్జా, అస్లం, బేగ్, అబ్దుల్ సలీం, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామి వార్షికోత్సవ మహోత్సవాల ముగింపు



ఎర్రగడ్డ,మేజర్ న్యూస్.. అయ్యప్ప 16వ వార్షికోత్సవ మండల పూజా మహోత్సవములు అత్యంత వైభవోపేతంగా ముగిసాయి. ఈ మేరకు బోరబండ డివిజన్ సైట్ 2లో గల శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర దేవాలయంలో కొలువు దీరిన అయ్యప్పస్వామికి మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు అభిషేకం, లక్షపుష్పార్చన, రుద్రాభిషేకంతో కొలచిన ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు చివరి రోజైన గురువారం 18 కలశాలతో అయ్యప్పకు మహాపడి పూజ సమర్పించారు. అనంతరం పరిసరాల వీధులలో అంగరంగవైభవంగా జరిగిన అయ్యప్ప రథ యాత్రలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని తరించారు. శివపార్వతులు, కుమారస్వామి, వినాయకుడు, అయ్యప్ప స్వామి వేషధారణలు అందరిని ఆకట్టుకోవడంతో పాటు భక్తిపారవస్యంలో ముంచెత్తాయి. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్ష్యులు లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మించిన నాటి నుండి ప్రతీయేడు నిర్వహిస్తున్న వార్షిక మహోత్సవం భక్తుల సహాకారంతో జయప్రదం అవుతుందని పేర్కొంటు వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వనజా లక్ష్మణ్ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్ష్యులు లక్ష్మణ్ గౌడ్, సభ్యులు బాలకృష్ణ , కాశీరావు, విజయ్‌కుమార్, తివారి, సత్యనారాయణ, నాగరాజు, సోమేశ్, గోవింద్, సురేష్ , బబులు గౌడ్, నవీన్, మధు, శ్రీను , పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు : జగదీశ్వర్ గౌడ్



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించిన భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ కన్ను మూయడం దేశానికి తీరని లోటని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ నియోజకవర్గ పరిధిలోని నల్లగండ్ల గ్రామంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో కలిసి జగదీశ్వర్ గౌడ్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ దేశం ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచిన వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి.కృష్ణ, మిరియాల రాఘవరావు, కృష్ణ ముదిరాజ్, మన్నెపల్లి సాంబశివరావు, ప్రభాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, గఫర్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ గౌడ్, సంగారెడ్డి, రవి కుమార్, కార్తీక్ గౌడ్, వెంకట్ రెడ్డి, పోచమ్మ, శివ గౌడ్, యాదగిరి, లక్ష్మణ్, బాలరాజ్ ముదిరాజ్, భారత్, జావీద్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముషారఫ్, శివానంద రెడ్డి, సుస్మిత, యూత్ నాయకులు దుర్గేష్, సాయి కిషోర్, కృష్ణ, యాదయ్య, సుధాకర్, నజీర్, వెంకటేష్ ముదిరాజ్, అశోక్ రెడ్డి, రాజు, జయ సాయి, సతీష్, మహిళలు పార్వతి, జయ, మౌనిక, నాగమ్మ, కల్పన, స్వాతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాయిమల అయ్యప్పస్వామి ఆలయ ప్రతిష్ఠ వార్షికోత్సవం



కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా డివిజన్ సాయిరాంనగర్ సాయిబాబానగర్ లోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయ ప్రతిష్ట వార్షికోత్సవం శుక్రవారం శ్రీ సాయి సేవ ట్రస్ట్ చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎంపి ఈటెల రాజేందర్,ఎంఎల్ఎ బండారి లక్ష్మారెడ్డిలు హాజరై ప్రత్యేకపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్బంగా 2000వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ ప్రభుదాస్,మాజీ కార్పోరేటర్లు శ్రీనివాస్ రెడ్డి,గొల్లూరి అంజయ్య, కార్యదర్శి హరినాథ్ రెడ్డి,కోశాధికారి శేఖర్,సంయుక్త కోశాధికారి ప్రసాద్,సీనియర్ నాయకులు బండారి నీలంరెడ్డి,నాయకులు మర్రి మోహన్ రెడ్డి,షేర్ మణెమ్మ పాల్గోన్నారు.

## 29న మన్నె సుబ్రమణ్యం సంతాప సభ

కాప్రా,మేజర్ న్యూస్..ప్రముఖ వ్యాపారవేత్త,తెలుగు దేశం పార్టీ సినీయర్ నాయకులు మన్నె సుబ్రమణ్యం సంతాప సభ ఉప్పల్ నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు టీజికే మూర్తి అద్వర్యంలో ఈసీఐఎల్ లయన్స్ క్లబ్ భవనంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సంతాప సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ జాతీయ పోలిట్ సభ్యులు బక్కిన నర్సింహులు,అరవింద్ కుమార్ గౌడ్,టీటీడి బోర్డ్ సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి,జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోస్న పాల్గోంటారని తెలిపారు.ఈ సంతాప సభ కార్యక్రమానికి ఉప్పల్ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గోన్నాలని రాష్ట్ర సీనియర్ నాయకులు నిరుగొండ సతీష్ కోరారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్ రెడ్డిని కలిసిన మస్తాన్ రెడ్డి



అల్లాపూర్, మేజర్ న్యూస్ : తెలంగాణ యూత్ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జక్కిడి శివచరణ్ రెడ్డిని కలిశారు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ నేతలు. మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మక్ అజయ్, కూకట్ పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ సలీమెద్దీన్ తో కలిసి శివచరణ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు అల్లాపూర్ కాంగ్రెస్ యువ నాయకుడు దేవరింటి మస్తాన్ రెడ్డి. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలిచి బాధ్యతలు తీసుకున్న శివచరణ్ రెడ్డికి శాలువా కప్పి సన్మానించారు. శివచరణ్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో యూత్ కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతుందని ఈ సందర్భంగా మస్తాన్ రెడ్డి అకాక్షించారు. అల్లాపూర్ డివిజన్ నాయకుడు సతీష్ రెడ్డితో పాటు మరికొందరు నేతలు శివచరణ్ రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

## మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కి శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులర్పించిన డిసిసి ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి స్వగృహంలో దివంగత నేత భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ పరమపదించారని తెలిసి శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులు అర్పించిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ గా ప్రణాళికా సంఘంలో యూజీసీ చైర్మన్, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా ప్రధానమంత్రిగా వారు దేశానికి వన్నె తీసుకొచ్చారు పీవీ నర్సింహారావు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు, దేశ ఆర్థిక మంత్రిగా దేశంలో సంస్కరణలు తీసుకురావడంలో వారు పోషించిన పాత్రను దేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది మేధావి, మితభాషి, సౌమ్యుడు, స్థిత ప్రజ్ఞత కలిగిన నేతగా మన్మోహన్ సింగ్ మన యువతరానికి ఆదర్శం మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు నిరాడంబర జీవితం, దేశం పట్ల వారి అంకిత భావం భావితరాలకు స్ఫూర్తి దాయకం ఆ మహనీయుని పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను పాల్గొన్న వారిలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మండలాల అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్ లు మాజీ సర్పంచ్లు మాజీ జెడ్పిటిసిలు వార్డు మెంబర్లు నాయకులు కార్యకర్తలు తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భారతదేశ మాజీ ప్రధాని ఆర్థిక వేత్త డాక్టర్ మనోహన్ సింగ్ కు ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

దుబ్బాక అర్సి. సూర్య మేజర్ న్యూస్: భారత దేశ మాజీ ప్రధాని ఆర్థిక వేత డాక్టర్ మన్మోహన్ సింగ్ కు సంతాప దిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో వారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు అనంతల శ్రీనివాస్ దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ దుబ్బాక మండల అధ్యక్షులు కొంగర రవి మాట్లాడుతూ భారత దేశనికి కాంగ్రెస్ పార్టీ కి ఆయన మరణం తీరని లోటని దేశ చరిత్ర లో దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒకటిగా నిలపెట్టిన నాయకుడని ఇందిరా గాంధీ ప్రధాని హయంలో ఆర్బిఐ గవర్నర్ గా ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించిన నాయకులు అని 2004 నుండి 2014 వరకు మన దేశానికి ప్రధాన మంత్రిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ పనిచేశరని తెలిపారు. వారి హయాంలో విద్య హక్కు చట్టం సమాచార హక్కు చట్టం జాతీయ ఉపాధి హామీ చట్టం అనేక బృహత్తర కార్యక్రమాలు



చేపట్టారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నేతగా ఎనలేని సేవలు అందించిన మహ నాయకులు డాక్టర్ మన్మోహన్ సింగ్ సిద్ధాంతాలను కొనసాగిస్తాం అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ ఆకుల భరత్ కడుదురి నరేందర్ రెడ్డి అనంతుల రాజు కోనాపురం బాలు మట్ట కిషన్ రెడ్డి ఉత్తం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయింది. : మాజీ ప్రధానికి ఘనమైన నివాళులు అర్పించిన నాయకులు



రామాయంపేట మేజర్ న్యూస్: దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని , దేశానికి మన్మోహన్ సింగ్ అవిశ్రాంతంగా సేవలందించారని ఆయన మరణం ఎంతో బాధాకరమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిట్టి మారుతి పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఆర్థిక వేత్త, మానవతావది మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ తన సుదీర్ఘ ప్రస్థానంలో అనేక ఉన్నత పదవులు చేపట్టారని ఆయా పదవులను సమర్ధవంతంగా నిర్వహించాలని కీర్తించారు. అలాగే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఆయన సేవలను గుర్తు చేస్తూ దేశం గొప్ప ఆర్థిక వేత్తను కోల్పోయిందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పంజా మహేందర్, లింగం గౌడ్, నసీరోద్దీన్, వై వెంకటేశం, సత్యనారాయణ, శ్రీకాంత్ గౌడ్ తదితరులు నివాళులర్పించారు.

## డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి

రేగోడు మేజర్ న్యూస్: మాజీ ప్రధాని ఆర్థిక సంస్కరణల రూపా శిల్పి డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివని మాజీ పిఏసిఎస్ చైర్మన్ శ్యామ్ రావు కులకర్ణి, పిఏసిఎస్ డైరెక్టర్ నాగేందర్ రావు కులకర్ణి, మాజీ సర్పంచ్ విజయ భాస్కర్, రామా గౌడ్ లు అన్నారు. శుక్రవారం రేగోడు లోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ ప్రధాని చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ రాధాకిషన్ గుప్తా, ఏఎంసీ డైరెక్టర్ సంగమేశ్వర్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ రాధా కిషన్, గ్రామ పార్టీ అధ్యక్షులు శంకరప్ప, నాయకులు నారాయణ, మండల డీలర్ల సంఘం



అధ్యక్షులు ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ మాణయ్య, కృష్ణమూర్తి యాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్ శివకుమార్, వజ్ర చందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని అత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు

దుబ్బాక అర్సి. సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక నియోజకవర్గం, దుబ్బాక మండలం చీకోడ్ గ్రామం తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత మన మన్మోహన్ సింగ్ తెలంగాణ ప్రజల జీర్ణించుకొని తెలంగాణ ప్రజలకు వెలుగును నింపిన మీకు తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటామని ఘన నివాళులు అర్పిస్తున్నాం.శుక్రవారం రోజు చికోడు గ్రామంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చనిపోయినందున అయన ఆత్మకు శాంతి చేకూరాలని ఘన నివాళులు అర్పించి అయన ఫొటోకు పూలమాల వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చీకోడు గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ పెంటం దేవరాజు వైస్ ప్రసిడెంట్ ఇనుప కనకరాజు బూత్ అధ్యక్షులు పెండేల రామస్వామి సీనియర్ నాయకులు బొంగరం బాలిరెడ్డి పోగుల రాజిరెడ్డి గడ్డం శ్రీనివాస్ గౌడ్ మోతోజి వెంకటాచారి వనం కనకయ్య,బెస్త రాజయ్య, ఎం డి శాదుల్ నాందిరి రాజయ్య ఇనుప రాజానర్సు కమ్మరి సురేష్ మోసర్ల



ఎల్లారెడ్డి బండ రాజు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బైరాన్ పల్లిలో మాజీ ప్రధానికి ఘన నివాళి




మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్: దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆర్థికవేత్త సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బైరాన్ పల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ బండి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ ఎడవెల్లి చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొలిపాక ఉపేందర్, దూల్మిట్ట మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గుంటుపల్లి మల్లేష్, గ్రామ శాఖ యూత్ ప్రెసిడెంట్ కొత్తపల్లి బాపురాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గందె మల్లేశం, కొలిపాక కనక స్వామి యూత్ కాంగ్రెస్ నందన బోయిన గణేష్, శివ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సంస్కరణలకు ఆంధ్రుడు దేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్



దుబ్బాక అర్సి. సూర్య మేజర్ న్యూస్ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు దివంగత మన్మోహన్ సింగ్ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్ దుబ్బాక మండలపి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్ అన్నారు. 1932 సెప్టెంబర్. 26. పంజాబ్లో జన్మించి. కేం బ్రిడ్జి యూనివర్సిటీలో ఆర్థిక శాస్త్రంలో ట్రైబోస్ ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ నుంచి ఎం ఏ డి ఎల్ పట్టా పొందాడని ఆయన తెలిపారు. ఆర్థిక సంక్షోభంలో కొడుకు పోతున్న భారతదేశానికి. తన శక్తి సామర్థ్యాలతో భారతదేశాన్ని ముందుకు నడిపించిన మేధావి మన్మోహన్ సింగ్ అన్నారు. సమాచార హక్కు చట్టం రైతు రుణమాఫీ లాంటి అనేక సంస్కరణలు అమలు చేసినటువంటి గొప్ప మేధావి మన్మోహన్ సింగ్ ఆయన మరణం పట్ల దేశం మొత్తం ప్రగాఢ సానుభూతి తెలియజేస్తుందని. అందులో భాగంగానే దుబ్బాక పట్టణంలో కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళి అర్పించడం జరిగిందన్నారు.

## మండల కేంద్రంలో భారత మాజీ ప్రధానికి ఘన నివాళి



మద్దూర్/మేజర్ న్యూస్: మద్దూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేక మల్లేశం భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆర్థికవేత్త తాను భారతదేశానికి చేసిన సేవలు మరువలేని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మద్దూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎఫ్ఎం షౌకత్ హలీ, మండల సీనియర్ నాయకులు ఉప్పలయ్య, మండల నాయకులు బూరుగు శంకర్ గౌడ్, పండుగ వేణుగోపాల్, మద్దూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఆరిఫ్, నాయకులు పసి అహ్మద్, ముంతాజ్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న దేవాలయం పవిత్రతను కాపాడని ఈ ఓ బాలాజీ శర్మ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: దేవాలయం పవిత్రతను,భక్తుల మనోభావాలను కాపాడవలసిన ఈ ఓ బాలాజీ శర్మ వ్యవహారం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.వివరాలలోకి వెళితే జిల్లా పరిధిలోని కొమురవెల్లి మల్లన్న దేవాలయం పవిత్రత ఈ ఓ కారణంగా దినదినం అబాసు పాలవుతూ భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా ఉన్నాయనే అభిప్రాయాలు వెలువడుతున్నాయి. ఈ నెల 29 న బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇటీవల ఈ ఓ అన్న కుమారుడు మరణించిన కారణంగా బ్రహ్మోత్సవాల కార్యక్రమాలకు దూరంగా ఉండవలసిన అధికారి స్వామి వారి కళ్యాణానికి అవసరమున్న ఆభరణాలు , పూజా సామాగ్రి రికార్డు గదిలో ఆయన స్వయంగా అర్చకులకు అందజేయడం వల్ల పలువురు మండిపడుతున్నారు. ఈ నెల చివరిలో ఆయన పదవీ విరమణ ఉన్నందున దుకాణ దారుల వద్ద రావలసిన కమిషన్ల కోసం తహ తహ లాడుతూ దేవాలయ పరిసరాల్లో తిరుగుతున్నట్లు పలువురు తీవ్ర స్థాయిలో ఆరోపణలు వచ్చి పడుతున్నాయి.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ ఓ పై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఓ వివరణ పలు ఆరోపణల పై ఆలయ ఈ ఓ బాలాజీ నీ చరవాణి ద్వారా వివరణ కోరగా సెలవు పెట్టింది వాస్తవమే నేను సెలవు పై ఉన్నాను .నేను ఆలయం లోపలికి వెళ్ళలేదు అని చెప్పారు.నేను సెలవు పై ఉన్నందున ఇంచార్జీ ఈ ఓ లను నియమించినట్లు తెలిపారు.

## మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం



అమీనుపూర్ మేజర్ న్యూస్...అమీనుపూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శివాలయం చౌరస్తాలో స్వర్గీయ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి అమీనుపూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు. మన్మోహన్ సింగ్ పార్లమెంటులో బిల్లు పెట్టి, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావటానికి ఎంతో దోహదం చేశారని శశిధర్ రెడ్డి మాజీ ప్రధానికి నివాళు లు అర్పిస్తూ, తమ ప్రసంగంలో అన్నారు. అమీనుపూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ రమేష్ యాదవ్ మాట్లాడుతూ, మన్మోహన్ సింగ్ దేశానికి మంచి ఆర్థికవేత్తగా దిశానిర్దేశం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొల్ల మల్లేష్, లక్ష్మీకాంత్ రావు, ఈశ్వర్ రెడ్డి, నర్రెగూడెం సతీష్, బంధంకొమ్ము శీను, సాయి కాలని మల్లేష్, శీను, భిక్షపతి, మల్లేష్, కృష్ణా యాదవ్, ఇక్రిశాట్ కాలని సలీం, మహేష్, మధురా నగర్ శీను, వెంకటేశ్వర రావు, బిల్లి శ్రీనివాస యాదవ్, రాఘవేంద్ర కాలని రమేష్, నవ్య సైది రెడ్డి, జయ, గోపాల్, రామచంద్రారెడ్డి, చుక్కారెడ్డి, శ్రీధర్, సృజనలక్ష్మి నగర్ ప్రవీణ్, మస్తాన్ నాయుడు, జీతప్ప, ఉస్కెబాయి సాయి, మరియు కె.ఎస్.జి. యువసేన, స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులు

### -మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ

తూప్రాన్ మేజర్ న్యూస్: తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, మన దేశ మాజీ ప్రధాని మహా నాయకుడు భారతదేశాన్ని క్లిష్ట పరిస్థితులలో ఆర్థిక సంక్షోభం నుండి కొత్త ఆర్థిక సంస్కరణలు చేసినా గొప్ప నాయకుడు పద్మ విభూషణ్ గ్రహీత , దేశాన్ని ప్రగతి పథంలో నిలిపిన మహా నాయకుడు డాక్టర్ శ్రీ మన్మోహన్ సింగ్ తుది శ్వాస వీడటంతో వారు దేశానికి చేసిన సేవలకు తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలు ప్రధానమంత్రిగా ఉండి అంతకుముందు దేశ ఆర్థిక శాఖ మంత్రిగా కృష్ణ పరిస్థితిలో దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లారని ఆయన చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు రవీందర్ గుప్తా, మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నేత మహేందర్ రెడ్డి, అధ్యక్షులు, కౌన్సిల



ర్లు జిన్నా భగవాన్ రెడ్డి రాముని శ్రీశైలం గౌడ్, చింత రవీందర్ రెడ్డి బాణా పురం రాజు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సరల నర్సింలు, దీపక్ రెడ్డి, నాగరాజు గౌడ్, టిఎన్ శ్రీనివాస్ తిరుపతి రెడ్డి, దామోదర్ రెడ్డి, దుర్గం నాగేష్, తుమ్మెట శ్రీనివాస్ యాదవ్ ,నర్సింగరావు, సాదా వెంకటరాములు, జంగం రాములు, జంగం యాదగి రి,శ్రీధర్ రెడ్డి, బొంది సిద్ధిరాములు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

**: టీపీసీసీ అధికార ప్రతినిధి, బండారు శ్రీకాంత్ రావు**

గజ్వేల్ మేజర్ న్యూస్ : ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని, మేధావిని, ఆర్థికవేత్తను కోల్పోయిందని అన్నారు. ఆయన ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ భౌతికంగా దూరమైనా ఆయన తీసుకువచ్చిన సంస్కరణలు చట్టాల రూపంలో భారతదేశ అభివృద్ధిలో సజీవంగా ఉంటారన్నారు. నాటి ప్రధాని పీవీ నరసింహారావు నేతృత్వంలో ఆర్థిక మంత్రిగా ముందుచూపుతో గొప్ప ప్రణాళికలను రచించి, వాటిని అమలుచేసి దేశంలో ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించారని కొనియాడారు. 2004 నుండి 2014 వరకు భారత ప్రధానమంత్రిగా ప్రపంచ వేదికపై భారతదేశాన్ని ఒక మహోన్నత శక్తిగా నిలబెట్టారని, యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా ఆయన దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. ప్రధానమంత్రిగా తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల కలను సాకారం చేశారన్నారు. కేవలం భారతదేశమే కాదు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకున్న గొప్ప మేధావి మన్మోహన్ సింగ్ అన్నారు. ఆయన పాటించిన శాంతియుత విధానాలు, ప్రగతిశీల దృక్పథం భారతదేశానికే కాదు, ప్రపంచం మొత్తానికి మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఒక రాజనీతిజ్ఞుడు, పండితుడు, మౌన ముని, మేధావి,ఆర్థికవేత్త, దూరదృష్టి గల నాయకుడు, దేశం గర్వించదగ్గ ఒక గొప్ప వారసుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చలేనిదని స్పష్టం చేశారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.



## మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు



దుబ్బాక ఆర్సి. సూర్య మేజర్ న్యూస్: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని దుబ్బాక మండల అధ్యక్షులు కొంగర రవి మన్మోహన్ సింగ్. చిత్ర పటానికి పుల మల వేసి తన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామని. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావని ఆయన సేవలను గుర్తుకు చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదని పేర్కొన్నారు. నిజాయితీ మంచితనం సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలని సూచించారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్ దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మండల ఉపాధ్యక్షులు కడుదురి నరేందర్ రెడ్డి సీనియర్ నాయకులు మట్ట కిషన్ రెడ్డి కోనాపురం బాలు యాదవ్ ఆకుల భరత్ అనంతుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను ఓదార్చిన మైనంపల్లి





కొల్చారం మేజర్ న్యూస్: గత రెండు రోజుల క్రితం కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామం వద్ద కరెంట్ షాక్ తో మరణించిన నవీన్ ప్రసాద్ కుటుంబాలను శుక్రవారం రోజున కిష్టాపూర్ గ్రామానికి వచ్చి బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చిన మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు. జరిగిన సంఘటన చాలా బాధాకరమని వారిని ఓదార్చి ఇరు కుటుంబాలకు తన వంతు సహాయంగా ఒక్కొక్కరి కుటుంబానికి 5 లక్షలు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది..ఇట్టి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్ మెదక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్. మెదక్ జిల్లా అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి . మాజీ జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మహిపాల్ రెడ్డి టీపీసీసి రాష్ట్ర నాయకులు సుప్రభాత రావు . కిష్టాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పెద్ది శ్రీశైలం నాయకులు నర్సాగౌడ్ ఎంబరి రాజయ్య శ్యామ్ కోళ్ల సత్యం మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెప్టైడ్, న్యూక్లియోటైడ్ లలో అపార అవకాశాలు

## ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న డాక్టర్ నవీన్ - క్లినికల్ డేటా సైన్స్ పై ముజీబుద్దీన్ చర్చాగోష్ఠి

పటాన్ చెరు మేజర్ న్యూస్...పెప్టైడ్ లు, న్యూక్లియోటైడ్ లలో అపార వాణిజ్య, పరిశోధన అవకాశాలు ఉన్నాయని, ఔషధ పరిశ్రమలో వాటికి ప్రాధాన్యం పెరుగుతోందని డాక్టర్ కె. నవీన్ కుమార్, సీనియర్ టెక్నికల్ సేల్స్ మేనేజర్, రికీ గ్లోబల్ ట్రేడింగ్ జోస్యం చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'వర్తమాన ఫార్మాస్యూటికల్ ఆవిష్కరణలు: పెప్టైడ్స్, బయోసిమిలర్స్' అనే అంశంపై ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు.వచ్చే ఏడాది నాటికి ఆ పరిశ్రమ వంద బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని, వృద్ధి రేటు 10 నుంచి 12 శాతం ఉంటుందని ఆ రంగ నిపుణుడు డాక్టర్ నవీన్ అంచనా వేశారు. మనదేశంలో పెప్టైడ్ మార్కెట్ 2024 నుంచి 2030 వరకు వార్షిక వృద్ధి రేటు 13.9 శాతం



ఉంటుందన్నారు. అదే విధంగా ప్రపంచ పెప్టైడ్ థెరప్యూటిక్స్ మార్కెట్ విలువ 2033 నాటికి 5.9 శాతం వృద్ధి రేటుతో 76.11 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని జోస్యం చెప్పారు. పెప్టైడ్ చికిత్సా సామర్థ్యాలను వివరిస్తూ, ల్యాబ్-ఉత్పత్తి చేసిన మానవ ఇన్సులిన్, గ్రోత్ హార్మోన్ తో సహా వివిధ వ్యాధుల చికిత్సలో వాటి కీలక పాత్రను డాక్టర్ నవీన్ ప్రముఖంగా ప్రస్తావించారు.క్లినికల్ డేటా సైన్స్ భవిష్యత్తు: ఉద్భవిస్తున్న ధోరణులు, అవకాశాలు' అనే అంశంపై జరిగిన చర్చాగోష్ఠిలో క్లినోసోల్ రీసెర్చ్ వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణాధికారి సీ.ఎస్.ముజీబుద్దీన్ ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ఔషధ పరిశ్రమలో జరుగుతున్న అభివృద్ధి, పరిశోధన-



అభివృద్ధి, క్లినికల్ ట్రయల్స్, ఔషధ అభివృద్ధి, ఫార్మాకోవిజిలెన్స్, తయారీ, నియంత్రణ వంటి పలు రంగాలలో ఎన్నో ఉపాధి అవకాశాలు వస్తున్నాయని చెప్పారు. వాటిని అందిపుచ్చుకోవడానికి ఇప్పటినుంచే సన్నద్ధం కావాలని, ఆయా రంగాలకు తగిన నైపుణ్యాలను అలవరచుకోవాలన్నారు. రెజ్యూమ్ తయారీ, స్మార్ట్ హైరింగ్ పద్ధతులు, నెట్వర్కింగ్ ప్రాముఖ్యతలను ఆయన వివరించారు. అంతేగాక, ఆధునిక ఇంటర్వ్యూ పద్ధతులు, యజమాని అంచనాలను ప్రస్తావించారు. పోటీ ఉ




ద్యోగ మార్కెట్లో అభివృద్ధి చెందడానికి విద్యార్థులకు ఆచరణాత్మక వ్యూహాలను అందించారు. క్లినికల్ డేటా సైన్స్, డేటా ఆధారిత ఆరోగ్య సంరక్షణ వంటివి వేగంగా వృద్ధి చెందుతున్న రంగాలుగా ముజీబుద్దీన్ పేర్కొన్నారు.విడివిడిగా జరిగిన ఈ కార్యక్రమాల అతిథులిద్దరినీ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. శివకుమార్ స్వాగతించి, సత్కరించగా, డాక్టర్ శ్రీకాంత్ గటాడి వందన సమర్పణతో ముగిశాయి. కెరీర్ గైడెన్స్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రమాకాంత్ బాల్ కూడా ఇందులో పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

### -నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

దుబ్బాక ఆర్సి. సూర్య మేజర్ న్యూస్: ప్రముఖ ఆర్థిక వేత్త,మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ భౌతికంగా దూరమైనా మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన సంస్కరణలు చట్టాల రూపంలో భారతదేశ అభివృద్ధిలో సజీవంగా ఉంటారన్నారు. నాటి ప్రధాని పీవీ నరసింహారావు నేతృత్వంలో ఆర్థిక మంత్రిగా గొప్ప ప్రణాళికలను రచించి, వాటిని అమలుచేసి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించారని కొనియాడారు.2004 నుండి 2014 వరకు భారత ప్రధానమంత్రిగా ప్రపంచ వేదిక పై భారతదేశాన్ని ఒక మహోన్నత శక్తిగా నిలబెట్టారని. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.ప్రధానమంత్రిగా తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా



ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల కలను సాకారం చేశారన్నారు.కేవలం భారతదేశమే కాదు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకున్న గొప్ప మేధావి మన్మోహన్ సింగ్ అన్నారు. అయన పాటించిన శాంతియుత విధానాలు, ప్రగతిశీల దృక్పథం భారతదేశానికే కాదు, ప్రపంచం మొత్తానికి మేలుచేస్తున్నాయన్నారు. ఒక రాజనీతిజ్ఞుడు,పండితుడు,మౌన ముని, మేధావి,ఆర్థికవేత్త,దూరదృష్టి గల నాయకుడు, దేశం గర్వించదగ్గ ఒక గొప్ప వారసుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చలేనిదని అన్నారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# మన్మోహన్ సింగ్ కి అశ్రునివాళి

మిరుదొడ్డి,మేజర్ న్యూస్: మండల పరిధిలోని కొండాపూర్ గ్రామపంచాయతీ వద్ద మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి అశ్రునివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పెద్దిరాజు మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని పేర్కొన్నారు. 1991 వ సంవత్సరంలో భారతదేశం అప్పుల పాలై ఆర్థిక వ్యవస్థ పూర్తిగా పతన వ్యవస్థలో ఉన్న సమయంలో ఆర్థిక సంస్కరణలను మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టారని అన్నారు. ఆయన సంస్కరణల ఫలితంగానే మన దేశాన్ని సంపద సృష్టిలో అగ్ర రాజ్యాలతో పోటీపడే విధంగా చేయడంలో ఆయన కృషి మరువలేనిది అని ఆయన అన్నారు. సింగ్ జీవిత కాలంలో అనేక రకాలైన పదవులు ఆయనను వరించాయని అన్నారు. సంకీర్ణ ప్రభుత్వాన్ని సుదీర్ఘంగా 10 సంవత్సరాల కాలం పాటు నడిపించడంలో ఆయనకు ఆయనే చాటి అని పేర్కొన్నారు. ఆయన ప్రధానమంత్రిగా రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్, గ్రామీణ ఉపాధి హామీ పథకం, అమెరికాతో పౌర అణు ఒప్పందం లాంటివి మర్చిపోలేనివని అని అన్నారు. 1998 నుండి 2004 వరకు రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఆయన నిర్వహించిన పాత్ర అమోఘమైంది పేర్కొన్నారు. కేవలం రాజకీయ పదవులనే కాకుండా ఆర్. బి .ఐ గవర్నర్ గా ఆయన సేవలు మరువలేని అన్నారు. దేశంలోనే కాకుండా దేశం వెలుపల ఆయన




చేసిన సేవలు చాలా ఉత్తమమైనవి అన్నారు. అందులో ఐక్యరాజ్యసమితిలోని కీలకమైన పదవులలో ఆయన కొనసాగి ఆ పదవులకే వన్నెతెచ్చారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కూడా ఆయన పాత్రను తెలంగాణ సమాజం జీవించినంత కాలం మర్చిపోదన్నారు. సింగ్ ఏ పదవిని చేపట్టిన ఆ పదవికి వన్నె వచ్చిందని పేర్కొన్నారు. ఎవరెన్ని విమర్శలు చేసినా మౌనంగా ఉండి తన పని తాను చేసుకుంటూ పోయే భారతరత్న అని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ చేసిన సేవలను గుర్తించిన భారతదేశం పద్మభూషణ్, పద్మ విభూషణ్ అవార్డులతో భారత ప్రభుత్వం ఆయన్ని సత్కరించిందన్నారు. ఆయన బాటలో మనందరం నడవడమే మనం ఆయనకిచ్చే గొప్ప నివాళి అని డాక్టర్ పెద్దిరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సురేందర్, బాలరాజు, బాపురెడ్డి, అమర్, ప్రశాంత్, శ్రీధర్, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి చొరవతో కుటుంబానికి నష్టపరిహారం



మృతుడు ఫైల్ ఫోటో కడారు కిషన్ (38)

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో నివసించే కడారు కిషన్ (38) పారిశ్రామికవాడలోని ఎక్స్ఎల్ రబ్బర్ లిమిటెడ్ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేసేవాడు.పరిశ్రమ పనుల నిమిత్తం రాజధాని ఢిల్లీకి వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందాడు.కార్మికుడి మృతి విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి కుటుంబానికి అండగా నిలుస్తూ పరిశ్రమ యాజమాన్యంతో నష్టపరిహారం అందించాలని చర్చ జరిపారు.ఈ మేరకు పరిశ్రమ యజమాన్యం బాధ్యత వహించి మృతుడి కుటుంబానికి నాయకుల చొరవ మేరకు 25 లక్షల రూపాయల నష్టపరిహారాన్ని అందించేందుకు ముందుకు వచ్చింది.అదేవిధంగా అంత్యక్రియల నిమిత్తం తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించారు. పుట్టెడు దుఃఖంలో మునిగిన నిరుపేద కుటుంబానికి కష్టకాలంలో అండగా నిలిచిన స్థానిక నాయకులకు పరిశ్రమ ప్రతినిధులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు పి.జైపాల్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మునీర్, స్థానిక నాయకులు భాస్కర్ రెడ్డి, శంకర్, శ్రీనివాస్, యువజన నాయకులు అబ్దుల్ బషీర్, బాధిత కుటుంబ సభ్యులు, పరిశ్రమ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

### - రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్



తొగుట,మేజర్ న్యూస్: ఈ నెల 29 న జనగామ లో జరిగే 3వ మహాసభకు అదిక సంఖ్య రజకులు తరలి రావాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29న జనగామ జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర 3వ మహసభ కు రావాలని కోరారు. 3వ మహాసభ కు జిల్లాలో ఉన్న రజక విద్యావేత్తలు, మేదావులు, నాయకులు, మహిళలు, తరలివచ్చి విజయ వంతం చేయాలని ఆయన కోరారు. రాబోయే రోజుల్లో రజకుల హక్కుల కోసం పోరాటం చేయ వలసిన అవసరం వుందన్నారు. మండల వ్యాప్తం గా అన్ని గ్రామాలలో ఉన్న రజకులు బారి ఎత్తున పాల్గొలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా యూత్ అధ్యక్షుడు చింతకింది కరుణా కర్, మండల నాయకులు గౌరారం సత్తయ్య, జూపల్లి నర్సింలు, రాచకొండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ దారులకు కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి చేయూత



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పాత భవనంలో పెన్షన్ కోసం క్యూ లైన్ లో నిల్చునే వృద్ధులకు, మహిళలకు, వికలాంగులకు స్థానిక సంఘ సేవకులు బిజెపి పట్టణ అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దాదాపు 30 వేల సొంత నిధులతో 100 కుర్చీలను అందించి పెద్ద మనసును చాటుకున్నారు. ప్రతి నెల పెన్షన్ దారులు సమయాన్ని వెచ్చించి వేచి ఉండడం గమనించి అండగా నిలిచారు. పేదల కష్టసుఖాల్లో వెన్నంటి ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్న ఆనంద కృష్ణారెడ్డికి పెన్షన్దారులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# ఎస్సై సాయి కుటుంబాన్ని ఓదార్చిన మైనంపల్లి హనుమంతరావు

కొల్చారం మేజర్ న్యూస్: కామారెడ్డి జిల్లా బిక్కనూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సాయి ప్రమాదవశాత్తు చెరులో పడి మరణించిన ఎస్సై సాయి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చిన మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు . తోపాటు జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ జిల్లా గ్రంధాల చైర్మన్ సుహాసిన్ రెడ్డి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్ ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వరి రెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్ డాక్టర్ బాలరాజ్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు





## బస్తీలో సీసీ రోడ్డు వెయ్యండి మహాప్రభో

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు బీరప్ప బస్తిలో ప్రజా సమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ మేరకు కాలనీలో రోడ్ల పరిస్థితి మరి దారుణంగా మారిందని రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేలా సిసి రోడ్డు వేయాలని స్థానికులతో కలిసి మాజీ వార్డు సభ్యుడు టి.భాస్కర్ మున్సిపల్ కమిషనర్ను విజ్ఞప్తి చేశారు. రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని,ఈ వీధిలో ఇప్పటివరకు అసలు సిసి రోడ్ వేయలేదని కాలనీలో నెలకొన్న మౌలిక వసతుల కల్పనకు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బస్తీ వాసులు, నవీన్, శ్రీను, మధు, రాములు, మహిళలు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- ఫుడ్ పాయిజన్ తో పిల్లలు మరణిస్తున్నా పట్టింపు లేదు - సంక్షేమ హాస్టళ్లు సమస్యల కుంపటిలా మారాయి - విద్యార్థుల పక్షాన ఏబీవీపీ పోరాడుతుంది - ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి రాంబాబు

సిద్దిపేట:మేజర్ న్యూస్: గత ప్రభుత్వం రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని అలాగే కొనసాగించి విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్థిక సామాజిక అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం నేడు పాలకుల స్వార్థపూరిత ఆలోచనల వల్ల ఆర్థిక సంక్షోభంతో సతమతమవుతుందన్నారు.పేద, బడుగు,బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ హాస్టల్లు సమస్యల కుంపటిల మారాయన్నారు.శుక్రవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏబీవీపీ నాయకులతో కలిసి రాష్ట్ర కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కూడా ఏబీవీపీ నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తుందన్నారు.సిద్దిపేట పట్టణంలో ఈ మధ్యే జరిగిన రాష్ట్ర మహాసభల్లో మూడు తీర్మానాలు ఆమోదించామన్నారు.మహాసభల్లో ఆమోదించిన విద్యారంగ సమస్యల తీర్మానాలను ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. విద్యార్థి,నిరుద్యోగులు కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ను గద్దె నెక్కిస్తే కాంగ్రెస్ కూడా అదే బాటలో పరిపాలన కొనసాగిస్తుందని ఆరోపించారు.ఇతర రాష్ట్రాల్లో విద్య కు పద్నాలుగు శాతం నిధులు కేటాయిస్తే తెలంగాణలో విద్య కు ఏడు శాతం నిధులు కేటాయించడం సరికాదన్నారు. గురుకులాల్లో



విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో చనిపోతున్నా ప్రభుత్వం నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరించడం ఏంటని ప్రశ్నించారు.144 సెక్షన్ విధించి హైదరాబాద్ లో విద్యార్థులు గుమి కూడకుండా చేస్తున్నారని ప్రైవేటు యూనివర్సిటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మండిపడ్డారు.ఏబీవీపీ నినాదం ఇస్తే ఆచరిస్తోందని ఎక్కడ విద్యార్థులకు సమస్యలు తలెత్తినా, అక్కడ ఏబీవీపీ పోరాటం చేస్తుందన్నారు.ప్రభుత్వ వైఖరి ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు అన్ని వర్గాల ప్రజలకు ఏబీవీపీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ మీడియా సమావేశంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ వివేక్ వర్ధన్,జిల్లా కన్వీనర్ ఆదిత్య,నగర కార్యదర్శి పరశురాములు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫణిందర్ పాల్గొన్నారు.

## భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటుం గజ్వేల్ కాంగ్రెస్ నాయకుడు

## : మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్

గజ్వేల్ మేజర్ న్యూస్ : దేశ ఆర్థికంగా క్లిష్ట సమయంలో వున్నప్పుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెచ్చిన ఆర్థిక సంస్కరణలను అమలు చేయడంలో ఆర్థికరంగ నిపుణుడుగా తన విద్వత్తును ప్రదర్శించారని కొనియాడారు.పీవీ మనసు గెలిచిన మన్మోహన్ సింగ్ ఆనేక ఉన్నత శిఖరాలకు చేరుకున్న భరతమాత ముద్దుబిడ్డగా కొనియాడారు. భారత ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ ఉద్యమాన్ని, ప్రజల మనోభావాలను అర్థం చేసుకుని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంపూర్ణ మద్దతు ప్రకటించి తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల కలను సాకారం చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగడం చారిత్రక సందర్భం అని అన్నారు.తెలంగాణ ఏర్పాటుకు వారందించిన మద్దతును, చేసిన కృషిని తెలంగాణ సమాజం సదా గుర్తుంచుకుంటుందని అన్నారు. మిత భాషిగా, అత్యంత సౌమ్యుడుగా, జ్ఞానాన్ని సొంతం చేసుకున్న స్థిత ప్రజ్ఞత కలిగిన నేతగా, నేటి రాజకీయ నాయకులకు ఓ రోల్డ్ గోల్డ్ మోడల్ గా ఉన్న భారత ప్రధానిగా, దేశ ఆర్థిక మంత్రిగా, ఆర్బిఐ గవర్నర్ గా ఆర్థిక వేత్త గా మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలు గొప్పవి అన్నారు. ప్రధాని అనేక ఒడుకు



దొడుగుల పరిస్థితులకు ఎదుర్కొంటూ సమర్ధవంతంగా పనిచేశారు. సమకాలీన చరిత్ర గుర్తుపెట్టు కుంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ ప్రజలకు పని కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని మన్మోహన్ సింగ్ హయాంలోనే ప్రారంభించారు RTI, US తో న్యూక్లియర్ డీల్, విద్యా హక్కు చట్టం, జాతీయ ఆహార భద్రత చట్టం, నేషనల్ హెల్త్ మిషన్, ఆర్థిక జిడిపి, పటిష్ట విదేశాంగ విధానాలతో ఆయన బలహీన ప్రధాని కాదని భూంనిరూపించుకున్నారు. మన్మోహన్ సింగ్ మరణం భారత దేశానికి తీరని లోటని శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# నేడు మద్దూర్ మండల పరిషత్ లో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

మద్దూర్/మేజర్ న్యూస్: మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తహసిల్దార్ ఎజీ రహీం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వేద గ్రామాలకు చెందిన 18 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను శనివారం ఉదయం మండల పరిషత్ కార్యాలయంలో జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు సకాలంలో మండల పరిషత్ కార్యాలయానికి హాజరై



కళ్యాణ లక్ష్మి చెక్కులను తీసుకోవాలని సూచించారు.

## మృదేవానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండల



కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు మాణిక్ ప్రభు గౌడ్ తల్లి నింగమణి శుక్రవారం మ-రణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి వెంట మాజీ జడ్పిటిసి నరసింహారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్ మాజీ సర్పంచ్ బాలయ్య మాజీ ఉప సర్పంచ్ సాయిలు మాజీ ఎంపీటీసీ సంగప్ప పిఎసిఎస్ చైర్మన్ గంగారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు పండరి, స్కూల్ చైర్మన్ బాలయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు నరసింహా గౌడ్, హనుమంతరావు, నాయకులు గంట విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## వేద పాఠశాల కరస్పాండెంట్ పసల శోభారాణి సంతోష్‌ను సత్కరించిన శ్రీనివాస్ రెడ్డి,రవీందర్



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: వేద ఇంగ్లీష్ మీడియం స్కూల్ నూతన భవనం ప్రారంభోత్సవం సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పసల శోభారాణి సంతోష్ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన కుకునూరు పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరుపాక శ్రీనివాస్ రెడ్డి, రెడ్డమైన రవీందర్ గౌటి భూపాల్ లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పది సంవత్సరాలు పాఠశాలను బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళ్లారని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని వారికీ కృతజ్ఞతలు తెలిపారు.

# మహానేతకు ఘన నివాళి



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మహానేతకు ఘన నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రమైన రాయికోడ్ లో శుక్రవారం నాడు మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మరణం భరించలేని లోటు వారు వినయ సాహసం కరుణకు ప్రతిరూపం భారతదేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పిగా ఎల్లప్పుడూ రాబోయే తరాలకు స్ఫూర్తి ఇచ్చారు వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించడం జరిగింది ఈయొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ చరిత్రలోనే మొదటిసారిగా రుణమాఫీ పరిచయం చేసిన మహోన్నతుడు

### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ :భారతదేశ చరిత్రలోనే మొదటిసారిగా రుణమాఫీ పరిచయం చేసిన మహోన్నుడు అని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వారి నివాసం వద్ద మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ 1982 నుండి 1985 వరకు ఆర్.బి.ఐ గవర్నర్, 1991 నుండి 1996 వరకు భారతదేశ ఆర్థిక మంత్రిగా, 2004 నుండి 2014 దేశ ప్రధానిగా పనిచేసి భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ప్రత్యేక సంస్కరణలు రూపొందించారన్నారు. అలాగే పేద ప్రజల మనుగడ కోసం ఉపాధి హామీ పథకం, ఆహార భద్రత పథకలు ప్రవేశపెట్టి విదేశీ వ్యాపార వర్తక పెట్టుబడులను ఆకర్షించారని తెలిపారు. మన్మోహన్ సింగ్ 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు కోట్ల మంది రైతులకు 72,000 కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల చిరకాల కోరిక రాష్ట్ర విభజన అనుకూల పరిస్థితులను ఆలోచించి రాష్ట్ర విభజనకు ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. ఈ సంతాప కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్ ఆరిఫ్ కంటెస్టెంట్ కార్పొరేటర్స్ బండి శ్రీనివాస్ గౌడ్, బాలప్ప, ఇలయ్యగౌడ్, శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, బలరాం, చౌడశ్రీనివాస్, కూన రాఘవేందర్ గౌడ్, నాగిళ్ల శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచ్, ఏమో సాగర్, గౌరీశెట్టి శివ, కృష్ణ యాదవ్, సుశాంత్, మధు, అరుణ్ గౌడ్, కే శంకర్, విజయ్ గుప్తా, తోకల శ్రీను, సంతోష్, వీరబాబు, బిల్లా, గుమస్తా మధుసూదన్, అరుణ్ కుమార్, రామకృష్ణారెడ్డి, భాగ్యలక్ష్మి, మైనార్టీ నాయకులు ఖాజా భాయ్, చాంద్ పాషా, షాకీర్, మక్బుల్ బాయ్, లాల్ మహమ్మద్, చోటు, తోఫిక్, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు : కాంగ్రెస్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని కాంగ్రెస్ నాయకు లు అన్నారు. శుక్రవారం మల్కాజిగిరి చౌరస్తా లో ఆయన చిత్ర పటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించా రు. కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో నాయకులు బికే శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, గుండా నిరంజన్, బాబు, సత్యనారాయణ, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, పిట్టల నాగరాజు, పీవీ సత్యనారా యణ, వెంకటేశ్వరరావు, చుంకు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## 8వ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా : డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్





జవహర్ నగర్, మేజర్‌న్యూస్‌: 8వ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. జవహర్‌నగర్ 8వ డివిజన్‌లోని పాపాయ్యనగర్‌లో స్థానిక ప్రజల సొంత నిధులు ఆయన సహకారంతో 170 మీటర్ల భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా కాలనీవాసులు డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, స్థానిక నాయకురాలు భారతమ్మలకు శాలువలు కప్పి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...డివిజన్ అభివృద్ధికి ఎల్లప్పుడు కృషి చేస్తున్నానన్నారు. ప్రజలందరి సహకారంతోనే డివిజన్ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. డివిజన్ ప్రజలు అభివృద్ధికి సహకరించి ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దుకోవడంలో భాగస్వాములు కావాలని కోరారు. స్వచ్ఛందంగా సహకరిస్తున్న ప్రజలకు ధన్యావాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాలనివాసులు సిద్దులు, తిరుపతి, నర్సింలు, మహేందర్, రాజయ్య, రమేష్ కుమార్, కృష్ణ, మల్లేష్, ప్రసాద్, మహిళలు తదితరులు పాల్గోన్నారు.

## అంగరంగ వైభవంగా కావడి ఊరేగింపు...



హైదరాబాద్, మేజర్ న్యూస్: అయ్యప్ప మండల ధీక్ష పూర్తయిన సందర్భంగా కావడి ఊరేగింపు కార్యక్రమం గురువారం రాత్రి అంగరంగవైభవంగా జరిగింది. ఏఎస్ రావు నగర్ హనుమాన్ దేవాలయం నుంచి అయ్యప్ప స్వామి దేవాలయం వరకూ నిర్వహించిన కావడి ఊరేగింపులో అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఛైర్మన్ ఎస్ ఆర్ ప్రసాద్ రాజు ,వంశీ ముదిరాజ్, యాదగిరి తుపాకుల, త్యాగరాజు ,నాగరాజు, సాయి ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లండి

- జలమండలి ఉద్యోగుల ఉచిత హెల్త్ కార్డులు జారీకి సానుకూల నిర్ణయం ప్రకటించాలి
- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వెం నరేందర్ రెడ్డి కి ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి విజ్ఞప్తి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న జలమండలి ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు, జలమండలి కంగర్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వెం నరేందర్ రెడ్డి కి విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా వెం నరేందర్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి శాలువా, పూలమాలలతో ఆయన ఘనంగా సన్మానించారు. గత 11 సంవత్సరాల నుండి జలమండలి కార్మిక ఉద్యోగుల సమస్యలు పరిస్కారం కాకపోవడంతో వారు అనేక సమస్యలు ఎదుర్కుంటున్నారని తెలిపారు. వేతనాల పెంపుదల, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికుల క్రమబద్దీకరణ, ఉద్యోగుల ప్రమోషన్ లు వంటి సమస్యలను విన్నవించారు. జలమండలి కార్మికుల ప్రయోజనాలను గతం నుండి కాంగ్రెస్ ప్రభుత్వాలే కాపాడుతున్నాయని, వేతనాల పెంపుదలతోపాటు అనేకమంది కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్దీకరించి ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదేనని రాజి రెడ్డి గుర్తు చేసారు. జలమండలి ఉద్యోగులందరికీ ఉచిత హెల్త్ కార్డులు జారీచేయాలని ఐ.ఎన్.టి.యు.సి జలమండలి కంగర్ యూనియన్ విజ్ఞాపన పత్రం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కార్యాలయానికి చేరిందని, ముఖ్యమంత్రితో మాట్లాడి సానుకూల నిర్ణయం తీసుకొని ఉచిత హెల్త్ కార్డులు జారీ ప్రక్రియ త్వరగతిన చేపట్టాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఐ.ఎన్.టి.యు.సి నేత మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, నేతలు చక్రధర్ రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకప్రియులకు అందుబాటులో 'జాలాది రత్నసుధీర్'సాహిత్యం!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : అమ్మచెక్కిన శిల్పాలే కొందరు మహనీయులు అంటారు రచయిత జాలాది రత్నసుధీర్.మహనీయులపై తల్లి ప్రభావంపై ఓ పుస్తకాన్ని తీసుకువచ్చారు ఈ రచయిత. కుమార్తెకు దేవుడు, తండ్రి ఎవరు గొప్ప అనే భావనలో తండ్రే గొప్పఅనే మౌలిక సూత్రంతో 'కుమార్తెకు ప్రేమతో నాన్న'-ఉత్తరాల పుస్తకాన్ని తీసుకు వచ్చారు. శ్రమించని దేహానికి స్వేదబిందు వెక్కడిది?తిరగబడని జాతికి పురోగమన మెక్కడిది? -అంటూ 'ప్రక్షాళన' కవిత్వం తీసుకువచ్చారు.రచయిత జాలాదిరత్నసుధీర్ కవి ,కథకుడు, గేయకర్త, నాటక కర్త, టీవీ కార్యక్రమాల రచయిత జాలాది రత్న సుధీర్.వ్యక్తిత్వ వికాస పుస్తకాలను తీసుకువచ్చారు. ఈ సాధన ,విజయాల వె నుక అధ్యయనం, జీవిత అనుభవాలే చొదక శక్తులు. రచనలో స్థిమితత్వం, సౌమ్యత ప్రతిఫలనాలే రచయిత వ్యక్తిత్వ రూపురేఖల్ని అందిస్తాయి. వీరి రచనలు అటు సాహిత్య అవసరాల్ని ఇటు సామాజిక అవసరాల్ని తీరుస్తున్నాయి జాలాది రచనలు. 35 జీవన చిత్రాలు, 100 ప్లస్ జీవితపాఠాలతో 'గెలవాలంటే'అనే పుస్తకాన్ని పాఠకలోకానికి అందించారు జాలాది.జీవితంలో,సమాజంలో గెలవాలంటే రహస్యాల్ని 'విజయానికి 7సూత్రాలు'పుస్తకాన్ని రచించారు. 'స్పర్శ', 'ప్రక్షాళన'..కవితాసంకలనాలను ఈ కవి తీసుకువచ్చారు. సార్క్‌దేశాల కవులు సమ్మేళనానికి తెలుగు వారికి ఈ కవి సారథ్యం వహించారు. సరదాల సంసారం, నీలిమేఘాలు సినిమాలకు పాటలను రచించారు. స్ఫూర్తి ఆర్ట్స్, సోమేపల్లి సంస్థల నుండి పురస్కారాలను అందుకున్నారు జాలాది. ఆలిండియా రేడియోలో ఈ రచయితల నాటికలు ,పాటలు ప్రసారమయ్యాయి. కేంద్రప్రభుత్వంలో ఫైనాన్స్ డైరెక్టర్‌గా ఉద్యోగవిరమణ చేసారు. జాలాది రత్నసుధీర్ కథలన్ని మనసు చుట్టూ మనోహరంగా తిరిగేలా రాసారు. చాలా చిన్నవిషయాలను ఎంతో గొప్పగా చెప్పారు ఈ కథల్లో. వీరి 'మనసు కథలు' విశేష పాఠకాదరణపొందాయి. జాలాది రత్నసుధీర్ అందించిన సాహిత్యం ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న బుక్‌ఫెయిర్‌లో రచయిత ఓ ప్రత్యేక స్టాల్‌ను తీసుకుని పాఠకులకు అందుబాటులో ఉంచారు!

## యేసు మహిమా మందిరం చర్చిలో ఘనంగా ప్రార్థనలు



హైదరాబాద్ మేజర్ న్యూస్ : యాకుత్ పూర్ నియోజకవర్గ పరిధిలోని ఐఎస్ డివిజన్ లోని చింతల్ బస్తిలో లో యేసు మహిమా మందిరం చర్చిలో ఘనంగా పోస్టర్ జి జెకర్యా ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.బుధవారం ఐఎస్ సదన్ డివిజన్ ప్రజలే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుండి కూడా క్రిస్మస్ పర్వదినాన అత్యధిక సంఖ్యలో యేసు మహిమ మందిరానికి క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.పోస్టర్ జి జెకర్యా తో క్రైస్తవ సోదరులు సోదరీమణులు ప్రత్యేక ప్రార్థనలు చేయించుకున్నారు.పాస్టర్ జి జెకర్యా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినాన్న క్రైస్తవ మరియు తెలంగాణ ప్రజలకు అందరికీ కరుణ శాంతి ప్రేమ కలగాలని ఆ ప్రభువుని కోరుకున్నట్టు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యేసు మహిమా మందిరం చర్చ్ కమిటీ సభ్యులు క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## పార్సీగుట్ట మెయిన్ రోడ్డును ఆనుకొని అనుమతులు లేని నిర్మాణాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి, బౌద్ధనగర్ డివిజన్ పరిధులలో ఎక్కడ చూసినా ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు, పార్సీగుట్ట మెయిన్ రోడ్డును ఆనుకొని పాత భవనంపైనే ఎటు వంటి అనుమతులు లేకుండా అధికారుల కళ్ళుగప్పి అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని స్థానికులు ఫిర్యాదులు చేస్తున్నారు. వెంటనే తగు చర్యలు నిర్మాణంపై తీసుకోవాలని సంబంధిత ఉన్నతా ధికారులను స్థానికులు కోరుతున్నారు.

# భారత మాజీ ప్రధానికి ఘన నివాళులు అర్పించిన - కాంగ్రెస్ నాయకులు



కోహెడ మేజర్ న్యూస్ :మండల కేంద్రంలో మాజీ ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ రాత్రి న్యూ ఢిల్లీలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంద ధర్మయ్య మాట్లాడుతూ మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ ఆర్ బిఐ గవర్నర్ గా,ఆర్థిక శాఖ కార్యదర్శి గా ముఖ్యంగా మాజీ ప్రధాని పివి నరసింహారావు మంత్రివర్గంలో ఆర్థికశాఖ మంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారు.సోనియా గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారు. అలాగే 2004 – 2014 వరకు దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి సమచార హక్కు చట్టం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం లాంటి సంచలనమైన గొప్ప పథకాలు ఎన్నో గొప్ప ఆర్థిక సంస్కరణలు,భారత దేశాన్ని ప్రపంచంలో ఒక గొప్ప ఆర్థిక శక్తి, గొప్ప దేశంగా తీర్చిదిద్దారు అని అన్నారు. ఈ సంతాప కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్,గ్రామ శాఖ అధ్యక్షులు,మాజీ సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ విభాగాల అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ నాయకులు,ఎన్ఎస్ యూఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దేశం మహోన్నత ఆర్థిక వేత్తను కోల్పోయింది

## - మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ మృతిపై మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ సంతాపం

కోహెడ మేజర్ న్యూస్ :ప్రముఖ ఆర్థికవేత్త,భారతదేశ రాజకీయ, దౌత్య రంగాలలో విశేషముగా కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి, మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం, దేశానికి తీరని లోటని, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఒక ప్రకటనలో శుక్రవారం ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. భారతదేశ సాంఘిక–ఆర్థిక రంగాలకు ఆయన చేసిన కృషి మరువలేనిది అన్నారు. ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం,విద్యాహక్కు చట్టం, అటవీ నిర్వాసితులకు,గిరిజనులకు అటవీ భూమిపై హక్కు కల్పించే చట్టం మొదటి యూపీఏ ప్రభుత్వ హయాంలో..మన్మోహన్ సింగ్ ప్రదాని గా ఉన్నప్పుడు అమలులోకి రావడం విశేషమన్నారు. మన్మోహన్ సింగ్ భారతదేశం యొక్క అత్యంత గౌరవనీయమైన దౌత్యవేత్తలలో ఒకరిగా కూడా గుర్తింపు పొందారన్నారు. ఆయన ప్రశాంతమైన మనస్తత్వం, మేధోప రమైన కఠినత్వంతో అంతర్జాతీయ వేదికపై సమర్థవంతమైన సంధానకర్తగా నిలబెట్టాయన్నారు. 2004 నుండి 2014 వరకు భారతదేశం యొక్క 14వ ప్రధానమంత్రిగా తన పదవీకాలం మొత్తం,డాక్టర్ మన్మోహన్ సింగ్ విభిన్నమైన సంకీర్ణ ప్రభుత్వాన్ని,వివాదాలకు దూరంగా నిర్వహించారన్నారు. ఆయన మరణం దేశానికి తీరని లోటని, ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో ఘనంగా మహా మండల పూజ



గజ్వేల్ మేజర్ న్యూస్:–సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో వైభవంగా మహా మండల పూజ కార్యక్రమం నిర్వహించారు. నంగునూరి నవీన్ స్వామి, కాపర్తి మణిదీప్ స్వామి, ఉప్పల కిషోర్ స్వామి, బుద్ధ రమేష్ స్వామి, గుడాల సందీప్ స్వామి, బిక్కుమల్ల నాగరాజు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం కన్నుల పండుగ నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు మహా అన్నప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప దేవాలయ కమిటీ అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్ గురు స్వామి మాట్లాడుతూ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని, గజ్వేల్ లోని అయ్యప్ప స్వామి దేవాలయం శబరిమల క్షేత్రంలోని దేవాలయంలో ఉన్న విధంగా ఉంటుందని, భక్తుల ఇలవేల్పుగా గజ్వేల్ అయ్యప్ప స్వామి దేవాలయం విరాజిల్లుతుందని, మహా మండల పూజ కార్యక్రమం, మహా పడిపూజ వైభవంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆ అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు నిండుగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు నంద బాల శర్మ అయ్యప్ప స్వాములు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# జనవరి 2 నుండి గ్రామాల్లో ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ సర్వే

మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూర్ ఉమ్మడి మండలంలో జనవరి 2023 నుండి 2024 వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై జనవరి రెండు 2025 నుండి సోషల్ ఆడిట్ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రామ్మోహన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 2024 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా జరిగిన పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సోషల్ ఆడిటింగ్ గానూ సోషల్ ఆడిట్ బృందం మండల కేంద్రానికి చేరుకోవడం జరిగిందని జనవరి 2 నుంచి ఈ సోషల్ ఆడిట్ నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.



# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు : ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్




రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ గాజుల బాబు చౌరస్తా మెయిన్ షాపింగ్ సెంటర్ దగ్గరున్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో. మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి సెక్రెటరీ షేక్ అబ్దుల్ గని, శివ కుమార్, శ్రీకాంత్, అబ్దుల్ సమీ, సయ్యద్ ఇర్ఫాన్, కరీముద్దీన్, ఎండి అజీమ్, అబ్దుల్లా, జాఫర్, సూఫియాన్, మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.




# వేం నరేందర్ రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన దరిపల్లి చంద్రం



సిద్ధిపేట:మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంబంధాల సలహాదారులు వేం నరేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్,గచ్చిబౌలిలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,టీపీసీసీ మెంబర్ దరిపల్లి చంద్రం. అనంతరం దరిపల్లి చంద్రం మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రభుత్వానికి,ప్రజలకు వారధిగా ఉంటూ ప్రభుత్వానికి సలహాలు సూచనలు చేస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు న్యాయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని నరేందర్ రెడ్డి సేవలను కొనియాడారు. సిద్దిపేట జిల్లాలో మధ్యలో నిలిచిపోయిన పలు అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని వేం నరేందర్ రెడ్డిని కోరారు. దీంతో ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తయ్యే విధంగా చూస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

# బడ్డింగ్ చెస్ కాంపిటీషన్‌లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థినీలు




గజ్వేల్ మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని స్థానిక శ్రీ జ్ఞాన సరస్వతి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో లియోనియో అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన బడ్డింగ్ చెస్ కాంపిటీషన్ లో శ్రీ జ్ఞాన సరస్వతి ఒకేషనల్ జూనియర్ కళాశాల గజ్వేల్ ద్వితీయ సంవత్సర విద్యార్థినీలు పాల్గొని ప్రథమ బహుమతిని గెలుచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బడ్డింగ్ చెస్ కాంపిటేషన్ లో గెలుపొందిన టీం సభ్యులు సాత్విక స్రవంతి నవ్య ,కళ్యాణి లు రూ. 11 వేల రూపాయలు నగదు బహుమతిని గెలుచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ నీల రమేష్ , అధ్యాపకులు రమేష్, దశరథ్ ప్రమోద్, దుర్గం సింగ్ విద్యార్థినీలను అభినందించారు.

# ఆవాలతో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అద్భుత చిత్రం

## చిత్రించి ఘన నివాళి అర్పించిన రామకోటి రామరాజు



గజ్వేల్ మేజర్ న్యూస్: భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి బాధాకరమని గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాప, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రాన్ని అవాలతో అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక గొప్ప వ్యక్తిని ఈ దేశం కోల్పోయింది. తనదైన ప్రతిభ, జ్ఞానంతో భారత దేశానికి ప్రధానిగా అపూర్వ సేవలందించిన మహనీయుడన్నారు. తెలంగాణ ప్రజల ఎన్నో దశబ్దాల ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ ను నెరవేర్చింది కూడా మన్మోహన్ సింగే అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఈ చిత్రాన్ని చిత్రించి ప్రార్థిస్తున్ననన్నానని తెలిపారు.